సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేదీ : 22/10/2019**

**యునైటెడ్ సహకార బ్యాంకు లిమిటెడ్, బాగ్నన్, జిల్లా హౌరా, పశ్చిమ బెంగాల్ –బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (సహకార సంఘాలకు వర్తించేది), సెక్షన్ 35A క్రింద నిర్దేశాలు – కాలపరిమితి పొడిగింపు**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (సహకార సంఘాలకు వర్తించేది) సెక్షన్ 56 తో కలిపి సెక్షన్ 35A(1) క్రింద ఇచ్చిన అధికారాలను వినియోగించుకొని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, యునైటెడ్ సహకార బ్యాంకు లిమిటెడ్, బాగ్నన్, పశ్చిమ బెంగాల్ పై భారతీయ రిజర్వు బ్యాంకు, జులై 18, 2018 పనివేళల ముగింపు నుండి నిర్దేశాలు విధించింది. సమయానుసారంగా మరియు చివరిగా అక్టోబర్ 18, 2019 వరకు పొడిగించిన అట్టి నిర్దేశాల కాలపరిమితిని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మరో ఆరు నెలల కాలానికి అంటే అక్టోబర్ 19, 2019 నుండి ఏప్రిల్ 18,2020 వరకు భారతీయ రిజర్వు బ్యాంకు పొడిగించింది. నిర్దేశాల యొక్క నకలు బ్యాంకు ప్రాంగణంలో, ప్రజా వీక్షణార్థం ప్రదర్శించబడినది.

భారతీయ రిజర్వు బ్యాంకు ద్వారా జారీ చేసిన పై నిర్దేశాలు, బ్యాంకింగ్ లైసెన్సు రద్దు చేసినట్లు భావించరాదు. ఆర్థిక స్థితి మెరుగుపడేంతవరకు పరిమితులతోకూడిన బ్యాంకింగ్ వ్యాపారాన్ని బ్యాంకు కొనసాగించవచ్చు. పరిస్థితుల మీద ఆధారపడి నిర్దేశాలలో మార్పులను సమయానుసారంగా, భారతీయ రిజర్వు బ్యాంకు పరిగణలోకి తీసుకోవచ్చు.

**(యోగేష్ దయాళ్)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2019-2020/1001**